ఆలయ వార్షికోత్సవం

జమ్మికుంట, మార్చి22: పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేక మహోత్సవాలు వేద పండితుడు సీ వెంకటేశ్శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకుడు శ్రీనివాస శర్మ, బ్రాహ్మణుల వేద మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, ప్రత్యేక పూజల అనంతరం స్థానిక శివాలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు పురవీధుల గుండా 'గ్రామోత్సవ రథోత్సవం' నిర్వహించారు. భక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలతో పట్టణం మార్మోగింది. గురుస్వాములు జయేందర్, మనోహర్, రాజేందర్, రాజేంద్రప్రసాద్, సంపత్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్ రావు, వీరరాజు తదితరులున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Jeedi Srinivas, S/o. Rayapocham, Age: 41 years, Occ: central Govt employee, R/o: H.No. 5-65, Valbhapur village Veenavanka mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 4 (Four days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Jammikunta village in survey number 631/A&B, a Vacant plot to an extent of 177.77 Square yards its equivalent to an extent of 148.61 square meters, within the boundaries bounded on:

North: Plot of Vaddepelly Srinivas
South: Plot of Nalubala Sujatha
East: 15'-00" wide Road
West: Govt Land

Is situated Jammikunta village and municipality limits & mandal of Karimnagar dist.

Date: 22-03-2024

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఏరుకొండ సరిత, W/o. చంద్రశేఖర్ గౌడ్, R/o. మల్లికార్జున హైట్స్, భగత్‌నగర్, కరీంనగర్ గారు, నరెడ్ల దేవేందర్‌రెడ్డి, S/o. రాంరెడ్డి, యెల్లాల అజేందర్ రెడ్డి, S/o. మల్లారెడ్డి, ఇద్దరి నివాసం కరీంనగర్ గార్ల నుండి కరీంనగర్ టౌన్‌లోని RTC వర్క్‌షాప్ ఏరియాలో సర్వే నెం. 1349 విస్తీర్ణం 329.39 చ.గ.లలో నిర్మితమైన టిన్ రూఫ్ ఇండ్లు నెం. 10-3-500, 10-3-499/2 గల వాటిని రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 1936/2024 ద్వారా కొనుగోలు చేసినారు, ఇందుకుగాను లోను నిమిత్తం నా క్లయింటు ICICI బ్యాంక్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. ఏరుకొండ సరిత గారు ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3478/1999 పోయినదని తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటుపై గాని లేదా పై ప్రాపర్టిపై గాని ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో తెలుపగలరు, లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI బ్యాంక్ లి॥ కరీంనగర్ బ్రాంచ్‌వారు ప్రొసీడు కాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995 ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

బలమైన ప్రతిపక్షంగా నిలబడుదాం..

కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

- ప్రజల పక్షాన ఉంటూ సమస్యలపై నిరంతరం ఉద్యమిద్దాం
- పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- చిగురుమామిడి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరు

చిగురుమామిడి, మార్చి 22: 'రాజకీయాల్లో గెలుపుపోటములు సహజం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తలవంచే ప్రసక్తి లేదు. బలమైన ప్రతిపక్షంగా నిలబడుదాం. ప్రజల పక్షాన ఉంటూ వారి సమస్యలపై నిరంతరం ఉద్యమిద్దాం' అని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ నివాసం సింగాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి చిగురుమామిడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలిచి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఆయనకు ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కేవలం మూడు లక్షల జనాభా మాత్రమే ఉన్న కరీంనగర్‌ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చి, కేంద్రం నుంచి రూ.1000 కోట్లు తీసుకువచ్చానని గుర్తుచేశారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు. జాతీయ రహదారుల కోసం పార్లమెంట్‌లో కొట్లాడి కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు నిర్మాణం చేయించామని చెప్పారు. రైల్వే ప్రాజెక్టు పనులను చేయించామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని నేడు రైతులను విస్మరించిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ బ్యారేజ్ పగుళ్ల సాకుతో యాసంగి సీజన్‌లో ప్రాజెక్టులను ఎండబెట్టిందని, రైతుల పంటలకు నీరు రాకుండా చేసిందని ధ్వజమెత్తారు. వ్యవసాయానికి సరైన కరెంటు సైతం ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో కింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు...

కార్యకర్తలు అధైర్యపడొద్దని, పార్టీ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను ఎండగట్టాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ ఎంపీపీ అందె సుజాత, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పన

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి
- డిఫరెంట్ జాబ్స్‌పై అవగాహన కల్పించండి
- వారధి సొసైటీ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్‌చౌరస్తా, మార్చి 22: ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థల్లో జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ అధ్యక్షతన వారధి సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నిరుద్యోగ యువతకు కల్పించిన ఉద్యోగావకాశాలు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారధి సొసైటీ కార్యక్రమాలను మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, జిల్లాలో అనేక పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ఐటీ టవర్ ఉన్నట్లు తెలిపారు. ఇందుకు పరిశ్రమల జీఎం, వారధి సొసైటీ కలిసి నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే అంశంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలపై యువత దృష్టిసారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై యువత దృష్టిసారించాలని సూచించారు. మూడు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో డిఫరెంట్ ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకం కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ చైర్మన్, కన్వీనర్‌గా జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఈవో జనార్దన్ రావు, డీఐసీ జీఎం నవీన్‌కుమార్, మెప్మా పీడీ రవీందర్, డీఆర్డీవో శ్రీధర్, ఎస్సీ డెవలప్‌మెంట్ డీడీ నతానియేల్, బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాశ్ కిరణ్, ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్సారార్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

కలెక్టరేట్, మార్చి 22: జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆమె ఎన్నికల నియమావళి అమలుపై ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేక కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సరిహద్దుల వద్ద ప్రత్యేక చెక్ పోస్టుల ద్వారా నిరంతరం నిఘా కొనసాగించాలన్నారు. వీటిని 24 గంటల పాటు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే మొబైల్ చెక్‌పోస్టులు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ముగ్గురికి జైలు

రాంనగర్ మార్చి 22: నగరంలో తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన పది మందిని ట్రాఫిక్ పోలీసులు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా ముగ్గురికి మూడు రోజుల జైలు, రూ. 5,500 జరిమానా విధించారు. మిగతా ఏడుగురికి రూ.11,500 జరిమానా విధించారు.

ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం

కలెక్టరేట్, మార్చి 22: నిత్య జీవితంలో తీసుకునే ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యకరమైన జీవితం ఆధారపడి ఉంటుందని ఆర్డీవో మహేశ్వర్ పేర్కొన్నారు. పోషణ్ పక్వాడాలో భాగంగా శుక్రవారం నగరంలోని కోతిరాంపూర్‌లో గల అన్నమనేని గార్డెన్‌లో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత తొలగాలంటే పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అన్నారు. జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. సీడీపీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు వరల్డ్ వాటర్ డేను పురస్కరించుకొని నీటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, గర్భిణులకు సీమంతం నిర్వహించగా, మేముసైతం ఫౌండేషన్ నిర్వాహకులు చకిలం శ్రీనివాస్-స్వప్న ఆధ్వర్యంలో మహిళలకు చీరెలు, గాజులు, పూలు, పండ్లు అందజేశారు. డీఎంహెచ్‌వో డా.సుజాత, యూనిసెఫ్ అధికారి కిషన్‌స్వామి, సూపర్‌వైజర్లు విజయ, అరుణ, పోషణ్ అభియాన్ అధికారి నాగరాజు, డీపీఏ రొమీల, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, శ్యామల, సరిత పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలి

హుజూరాబాద్ రూరల్/ చిగురుమామిడి/ మానకొండూర్ రూరల్, మార్చి 22: గర్భిణులు, బాలింతలు, తల్లులు పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలని, ఆకుకూరలు, బెల్లం, కాయగూరలు, పండ్లు నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మానకొండూర్ మండలం వెల్ది గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి సీడీపీవో సబిత హాజరై మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో అరవింద, ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, హరికిషన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, అరుణ, ఏంఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పద్మజ, ఆర్ పద్మజ, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని పోచమ్మ వాడ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో తిరుమల మాట్లాడుతూ, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయ, జ్యోతీరాణి, సబితా, సుకన్య, అరుణ, పద్మ, సంధ్య, ఫాతిమా, రషీదా, సులోచన, తిరుపతమ్మ, అరుణ, శోభ, గర్భిణులు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి, సీతారాంపూర్ గ్రామాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజశ్రీ, ఇందిర హాజరై మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రాజమణి, వరలక్ష్మి, సరోజన, రాజమణి, గర్భిణులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయా చోట్ల గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఏడు నెలల చిన్నారులకు అన్నప్రాసన, మూడేండ్లు పైబడిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

తిమ్మాపూర్ రూరల్, మార్చి 22: తిమ్మాపూర్ మండలం పొలంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా శుక్రవారం తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అలాగే జల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వంగ శ్రీనివాస్, మడ రవీందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎం తిరుమల, అంగన్‌వాడీ టీచర్లు పీ రేణుక, డీ రాజేశ్వరి, సుమలత, వీవోలు, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలువాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

హుజూరాబాద్ రూరల్, మార్చి 22: వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలువాలని కమల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే వీ సతీశ్‌కుమార్ సూచించారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కళాశాలలో వీబీజీఆర్ పేరుతో నిర్వహిస్తున్న సాంస్కృతిక వార్షికోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పేదరికం తొలగిపోవాలంటే చదువు ఒక్కటే పరిష్కారమని తెలిపారు. చదువు ద్వారా ప్రతి వ్యక్తీ ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి

కార్పొరేషన్, మార్చి 22: కరీంనగర్ నగరపాలక సంస్థలో సీఎం హామీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు ఆకుల నర్సయ్య రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని మంత్రికి విన్నవించారు.

ల్యాప్‌టాప్‌ల వితరణ

వీణవంక, మార్చి 22: మండలంలోని బేతిగల్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూజివీడు సీడ్స్ కంపెనీ సౌజన్యంతో ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి ఆధ్వర్యంలో 26 ల్యాప్‌టాప్‌లు వితరణ చేశారు. డీజీఎంలు శ్రీనివాసరావు, సంజయ్ కులకర్ణి, జగదీశ్, జూనియర్ అసిస్టెంట్ దూడపాక రవి, పాఠశాల హెచ్ఎం డీ రాజమల్లు, నాయకులు మాసాడి మాధవరావు, సంపత్‌రావు, సారయ్య పాల్గొన్నారు.

గోడౌన్ నిర్మించాలి

శంకరపట్నం, మార్చి 22: చింతలపల్లి గ్రామంలో సహకార సంఘం గోడౌన్ నిర్మించాలని సంఘం సభ్యులు, రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం మెట్‌పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో విండో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా మా క్లైంట్ అయిన శ్రీ తిప్పని మధుకర్, తండ్రి పేరు: రాయమల్లు, వయస్సు: 36 సం॥లు, నివాసం: ఇంటి నం: 4-98, నాయక్ పల్లి, కనగర్తి గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారు శ్రీ తాళ్లూరి సత్యనారాయణ, తండ్రి పేరు: కీ.శే. వెంకట నర్సయ్య, నివాసం: అప్పన్నపేట్ గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారికి వీరి తల్లిదండ్రుల నుండి వారసత్వముగా సంక్రమించిన ఈ క్రింద పెద్యాల్లో పేర్కొనబడిన ఆస్తిని కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకొని కొంత డబ్బు బయనాగా చెల్లించినారు. వీరి సోదరుడు అయిన శ్రీ తాళ్లూరి శ్రీధర్ గారు నుండి హక్కు విడుదల దస్తావేజు నం: 1190/2024, SRO Peddapalli, తేది: 20-03-2024 ద్వారా సంపూర్ణ హక్కులు/యాజమాన్య హక్కులు కలిగి వున్నారు.

: షెడ్యూల్ ఆస్తి వివరములు :

అప్పన్నపేట్ గ్రామ రెవిన్యూ శివారు యందలి సర్వే నం. 774, లోని ప్లాటు నం. 217 (Part) మరియు 243 (Part), RCC House bearing No. 1-145/10, విస్తీర్ణము: 159.98 Sq.yds, ఇట్టి ఆస్తి/ప్లాట్‌కు హద్దులు: ఉత్తరము: ప్లాటు నం. 218 మరియు 242, దక్షణము: నం. 216 మరియు 244, తూర్పు: 33' ఫీట్ల జి.పి. రోడ్ మరియు చిలుకూరి రాజయ్య ప్లాటు నం. 243 (Part), పడమర: చంద్ర మోహన్ ప్లాటు నం. 217 (Part)

కావున ఇట్టి విక్రయ ఒప్పందం పైన ఎవరికైనా హక్కులు గాని, అభ్యంతరములు గాని వున్న యెడల సంబంధిత పత్రములతో/ ఆధారములతో ఈ క్రింద చిరునామాలో గల వారికి (07) రోజులలో సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లైంట్ మిగితా విక్రయ డబ్బులు చెల్లించి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు, గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

Date: 23-03-2024 Place: Peddapalli

ఇట్లు: Sd/- **అమిలిశెట్టి కృష్ణ,** న్యాయవాది
ఇ.నెం. 4-3-213/B/1, పెద్దపల్లి పట్టణము మరియు జిల్లా.
Cell: 98851 28854, 98493 76681.

ఓటరు అవగాహన కార్యక్రమం

కొత్తపల్లి, మార్చి 22: స్థానిక వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం (కరీంనగర్), యువశక్తి యూత్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెప్మా పీడీ, స్వీప్ నోడల్ అధికారి రవీందర్, నెహ్రూ యువ కేంద్రం అధికారి వెంకట్ రాంబాబు హాజరై మాట్లాడారు. కళాశాల చెర్మన్ గోవిందపరం కృష్ణ, యువజన సంఘాల ప్రతినిధి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, మార్చి 22: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించగా, వారిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఓఎంఎన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థులు మయాంక్ రెడ్డి, విహాన్ కృష్ణ, రహమాన్, ఆరాధ్య, క్రిషిక్ ప్రిన్స్, తదితరులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పొదుపుతోనే నీటి ఎద్దడికి చెక్

కలెక్టరేట్, మార్చి 22: భూగర్భ జలాలను పొదుపు చేయడంతోనే నీటి ఎద్దడికి చెక్ పెట్టవచ్చని భూగర్భ జలవనరుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శైలశ్రీ మల్లిక పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని జ్యోతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నీళ్లు వృథా కాకుండా రూఫ్ వాటర్ సేవింగ్, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రౌండ్ వాటర్ ఏడీ శైలశ్రీ మల్లిక, ఇంజినీర్ ప్రకాశ్‌రావును శాలువాలతో సత్కరించారు. ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని, సహాయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రాజ్ కమల్, ఆప్తమిత్ర కనకరాజు, భూగర్భ జల సంరక్షకుడు శ్రీనివాస్, ఫౌజియా, ఉమ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

కొత్తపల్లి, మార్చి 22: జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, జువాలజీ ఫోరం సంయుక్తంగా ఇటీవల నిర్వహించిన పిచ్చుకల దినోత్సవ పోటీల్లో స్థానిక వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్ రావు, వైస్ చైర్మన్ ఆర్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ ప్రశాంత్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

గంగాధర, మార్చి 22 : ఉప్పరమల్యాల తుమ్మెదల గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉప్పరమల్యాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు హాజరై కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరికిషన్, ఎంపీటీసీ ముద్దం జమున-నగేశ్, మాజీ సర్పంచ్ బొల్లాడి మంజుల-శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

రామడుగు(చొప్పదండి), మార్చి 22: వెలిచాల గ్రామంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూడో రోజు వేద పండితులు నిత్యహోమం, కుంకుమ పూజ, నందన వనంలో కల్యాణమూర్తులకు వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ, ఈ నెల 24 వరకు శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మాజీ సర్పంచ్ వీర్ల సరోజన, భక్తులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే సంఘం అభివృద్ధి

చొప్పదండి, మార్